

# ప్రపంచాన్ని నే నెందుకు గౌరవించాలి ?

* జి. డి ప్రసాదరావు *

ప్రాపులు విశాలాకాశాన్ని వెలిగించే విద్యుల్లతల్లా ఉన్నాయి. చేతుల కదలికచే కలిగే గాజుల రవముల మధురసంగీత ఆలాపనను, గ్రహపురి భ్రమణసంగీతాన్ని చేస్తున్నాయి. చెంగు వినురుకు కదలి జడలోని పూలు సుహాసనలీనతో మత్తెక్కిస్తున్నాయి.

స్త్రీ ప్రకృతిహృదయము గాబోలు. స్త్రీ లేకుంటే ప్రకృతే అర్థమవదేమో.

దీపపు వెలుతురులోంచి ఆమె ముఖము సిగ్గుచే ఎర్రబారి గులాబీలాగు కన్పించింది. హృదయంలోని విచారరేఖలు కాబోలు యెంత దాచుకుందామన్నా దాగక ముఖంలోంచి ఇప్పుడప్పుడు తొంగిచూస్తున్నాయి.

"ఏమలా ఆలోచిస్తున్నారు" అంటూ అతి విలాసంగా యెంతో ప్రేమతో నా ప్రక్కనే కూచుందామె. ఆమె మృదువైన శరీరస్పర్శకు నా ఒళ్ళు కొంచెం పులకరించింది.

"మాగవారా ! మాటాడరేమి !" నవ్వుతూ నా చేయిపట్టుకొని ముఖంలోకి చూస్తూ అడిగింది.

స్నో, క్రీము, పౌడరు వగైరాలు వేసుకుబడిన ఆమె ముఖము సహజసౌందర్యాన్ని మించే ఉంది.

స్త్రీ మానవహృదయానికి ఒక అద్దం కాబోలు. స్త్రీ లేకుంటే మానవహృదయమే అర్థమవదేమో.

మాపు మరలించుకుంటూ అడ్డంగా కట్టబడి ఉన్న తెరలోంచి చాపపైని నిద్రపోతున్న ఒక పసిబాలుని చూచా, త్రుళ్ళిపడి 'యెవరా అబ్బాయి' అని ప్రశ్నించా.

"ఎవరైతే మీకెందుకులెండి" అంది కొంచెం గతుక్కుమని తేలివిగా.

"పాపం పసిపిల్లడ్ని ఆ చాపమీదపడేశావా ? ఈ మంచంమీద వేయరాదా" అన్నా.

విధిలేక, యిష్టంలేకపోయినా ఆమె ఆ బాలుణ్ని యెత్తి మంచంమీద నా ప్రక్కన పరుండబెట్టింది.

భీకరప్రపంచ జీవితసంగ్రామ విషయం యేమీ నిమిత్తంలేకుండా, అమాయకంగా నిద్రపోతున్న ఆ బాలుణ్ని చూస్తే యేవో ఆలోచనలు, భావాలు అరంకాకుండా పరిగెట్టి పోతున్నాయి. బాలుర దేవతాస్వరూపులు. అజ్ఞానాంధకారంలో చక్కని వెలుగులు.

పాపం ఆదమ్మ చాలాయిదయిపోతూంది. ఆ బాలుని శరీరాన్ని నిమురుతూ, తలకలు దిద్దుతూ మాతృహృదయాన్ని కప్పిపుచ్చలేకపోతూంది. మొదటిలో ఉన్న చురుకు, సరసం యిప్పుడు ఆమెలోకూడా తగ్గాయి. హృదయంలో యేదో కలతపడుతున్నట్టు ముఖము చాటుతూంది. ఆదమ్మలో చాలామార్పు కలిగింది. తన నిజరూపంలోకి, సద్గుణాలలోకి తిరిగి ఆదమ్మ వస్తూంది. తలెత్తి నన్ను చూడటానికికూడా సిగ్గుపడుతూంది.

ఆదమ్మలో కలిగే మార్పులు చూస్తున్న నా మనసులోకూడా చాలామార్పు వచ్చింది. నిజంగా ఆదమ్మ వేశ్యకాదని, ఆమెలో ఈ క్షణంలో

కలిగే మార్పులు తెలియజేస్తున్నాయి. ఆదమ్మ పవిత్రహృదయురాలని, సుగుణసంపన్నురాలని ఈ మార్పులు తెలియజేస్తున్నాయి. ఆదమ్మ తన అభిరుచికి, అభిమానానికి వ్యతిరేకంగా జీవిస్తుందని మార్పులే తెలియజేస్తున్నాయి. ఆదమ్మ ఇంతటికీ తనజీవితాన్ని సంఘంలో యెంత నీచంగా గడుపుతూఉన్నా ఆదమ్మలో కలిగే ఈ మార్పులే ఆదమ్మ ఆత్మగౌరవాన్ని, అణగి నశించిపోతున్న నీతిని తెలియజేస్తున్నాయి. ఆదమ్మ పరిస్థితులు అనుకూలంగా ఉంటే పవిత్రస్త్రీలలో తానూ ఒకతెగా నిలువగలదని ఈ మార్పులే తెలియజేస్తున్నాయి.

ఆదమ్మలో కలిగిన మార్పులకు నాకు హృదయపరివర్తన కలిగింది. అతితీవ్రంగా తన ఉదాసీనత వెల్లగక్కుతూ విధితో పోరాడుతున్న ఆదమ్మ హృదయం, మా యిద్దరిమధ్యనున్న నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ మాటాడుతుంది, ఆదమ్మ మాత్రం మూగపోయింది.

"నేను యెంతనీచంగా బ్రతుకుతున్నానో నాకు తెలుసు. నేను దినదినము యెంతబాధపడుతున్నానో నాకు తెలుసు. నా కడుపు ఆకలికోసం, నా కన్నతండ్రి జీవనాధారంకోసం, నేను ఏ పని చేస్తున్నానో నాకు తెలుసు. మన ప్రపంచం, మనసంఘం, మనతోటి మానవులు నా జీవితానికి వేరేమార్గం చూపలేకపోయారు. మొదటిలో ఉండే సిగ్గూ భయం యిప్పుడు నాకు లేనేలేవు. నా గురించి తలంచని ప్రపంచాన్ని చూచి నే నెందుకు భయపడాలి, సిగ్గుపడాలి. నా దారి నాది. నన్ను నీచంగా నిరసించి దూషించే ఈ ప్రపంచాన్ని నే నెందుకు గౌరవించాలి.

కులటగా ఈ వృత్తిచేస్తూ దినదినక్షయంగా కాలంగడిపే నా బాధాక్రాంతజీవితాన్ని చెప్తే మాత్రం ఏం లాభం? ఎవరు కనికరించి నాకు విముక్తి మార్గాన్ని చూపగలరు? నాలోనే నేను కుమిలిపోతున్నాను. నా దుఃఖాన్ని నేను దిగమ్రింగుతున్నాను. నా కష్టాల్ని నేను భరించి బాధపడుతున్నాను. ఎంచేత, నా గోడు యొకరికీ అవసరంలేదు గనుక.

నేను విలాసంగా ఉంటానని, అందంగా కనిపిస్తున్నానని, సరదాగా మాటాడతానని, వాటి


పాండియన్ ఇన్స్యూరెన్సు
కంపెనీ, లిమిటెడ్.
(ఇండియాలో స్థాపితము)
ఉన్నత సేవ చేయుచున్నది
అగ్ని. నావిక, మోటారు, ప్రమాదముల భీమా
మొదలగు భీమాలను నిర్వహించును.
మొత్తం ఆస్తులు రూ. 65,00,000 దాటినవి
హెడ్డాఫీసు: మధుర
బ్రాంచీలు: బొంబాయి, అహమ్మదాబాదు, కలకత్తా, నాగపూర్
ప్రిన్సిపల్ ఏజంట్లు: మెసర్సు ఏ & ఎఫ్. హార్వీ లిమిటెడ్. మధుర.
మెసర్సు కె. ఎం. ఎస్. లక్ష్మణయ్యర్ అండ్ సన్సు.
మధుర, తిండివనం, మద్రాసు, నగరి, బెజవాడ, కాకినాడ, విజయనగరం సిటీ.

లాభాన్ని కోరే నా తోటిమానవులు నా హృదయయాతనను తెలుసుకోవడంలేదు. వారి ఆనందానికి నన్ను ఎరగా చేసుకొని నా రక్తమాంసాల్ని రాక్షసులులా తింటున్నారు.

నాలో నేను ఎంత కుమిలి కృశించిపోతున్నానో మీకేమి తెలుసు. మీరు మనోహరంగా ఆకర్షణీయంగా, అందంగా కనిపిస్తున్నానంటే మీ కోసమనుకున్నారా, కాదు కాదు. నా కడుపు కోసం, నా బ్రతుకు కోసం. మీరు తెలీదని కాదు. తెలిసినాకూడా మీరు ఆమాత్రం సహాయపడలేరు. తోటిమానవుల శిలకన్న మన మానవహృదయం నాలాంటివాళ్లను దయదలుస్తుందా ఏమిటి."

"ఆ ఆ" అంటూ ఆదమ్మ ముఖము చూచా, అందానికి బదులు భయంకరంగా ఉంది.

జీవంలేని పాషాణంతోను, కనిపించనిగాలితోను, ఏకాకిగా, నిస్సహాయురాలుగా, నిస్సత్తువతో యుద్ధం చేస్తూంది ఆదమ్మ.

చూడలేక మళ్లీ తలప్రక్కకు తిప్పుకున్నాను నిశ్శబ్దంలోంచి మళ్లీ మాటలు ఏవేవో వినిపిస్తున్నాయి.

"పోనీ ప్రపంచం ఎలా పోతేపోనీ, ఈ వృత్తి చేయలేక మొదటలో ఆత్మహత్య చేసుకుందామనుకున్నాను. కాని మళ్లీ ప్రపంచమే ఆకర్షణీయంగా కనిపించింది. ఎందుకు తొందరపడతావని నన్ను అదిమాయించింది. ఇందుకే.

పోనీ ఎవరేమనుకుంటే అనుకోనీ, మీరు— అంటే మీరు మాత్రం ఈ దిక్కులేని అనాథను, విధిలేక ఈ వృత్తిచేసే ఈ పాపిష్టిరాలిని దయతో చూడండి. అదే చాలు నాకూను. అందరూ కాకపోయినా ఏ ఒకరైనా నాకు దయతో చూచారంటే వాళ్లే నాకు సర్వప్రపంచం. ఆ ప్రపంచమే నా సంతోషస్థలం. ఆ స్థలమే నా స్వర్గం. ఆ స్వర్గమే నా భౌతికశరీరాన్ని మార్చే దివ్యలోకం. ఆ లోకంలో తిరుగుతూ మానసికంగా ఒక క్షణం ఆనందిస్తాను.

మీరైనా తెలుసుకోండి, మీలాగే నాకూ గౌరవంగా జీవించాలని, నాతోటి స్త్రీలలాగే ఒక పవిత్రగృహిణిగా జీవితాన్ని మనోహరంగా గడపాలని ఉండేది. వింటున్నారో లేదో. విన్నా మాత్రం ఏమి ప్రయోజనముంది? అందరిలాగే మీరూను మరచిపోయి మీ మార్గాన్ని మీరు పోతారు. అంతేగా. అప్పుడే పెడముఖము పెట్టుకొని ఎలా కూర్చున్నారో, సరే మిమ్మల్ని నిర్బంధించలేదు.

## ఆనందవాణి పోస్టుబాక్సు నెంబరు

## 1583

చందాదార్లు, వ్యాసకర్తలు, ఏజెంట్లు తాము ఆనందవాణికివ్రాసే ఉత్తరాల చిరునామాలో పై నెంబరును తప్పక ఉదాహరించవలెను లేనిచో మాకు ఆ జాబులు చేరడంలో ఆలస్యం జరగవచ్చు

—మేనేజరు

పాపం నా గొడవ ఎందుకులెండి మీకు. నా దుఃఖంతో మీకెందుకు. నేను విచారం కలుగజేయాలి. నా వైపు చూడండి, మిమ్మల్ని మరేమీ అడగను, అదే చాలు నాకు."

"ఆ ఆ" అంటూ ఆదమ్మ ముఖంలోకి మళ్లీ చూచాను. దించినతల దించినట్టే ఉంది. అశ్రుపూరిత నేత్రాలతో ఆదమ్మ తనబిడ్డ ముఖంలోకి యింకా చూస్తూనే ఉంది.

కూచోలేక చటాలున లేచి, మాటాడకుండా అతి తొందరగా వీధిగుమ్మందాటి రోడ్డుమీదపడి వెనకాలకైనా చూడకుండా గబగబా పోతున్నాను.

"మీకెందుకు నేను విచారం కలుగజేయాలి."

నల్లనిమేఘాలు నిశీథరాత్రి చుక్కల వెలుగును కప్పేస్తూ అంధకారాన్ని మరీ ఎక్కువ చేస్తున్నాయి.

పొంచున్న రిక్షావాడు "బక్షీష్, సార్" అని వెనకాల వస్తున్నట్టుంది.

త్రోవలో గోడకు అంటించిఉన్న కాగితం మీద గుండెలు విరుచుకొని వికారం కలిగిస్తూ చంద్రలేఖబొమ్మ మెరుపుకాంతిలోంచి చూచి నవ్వబోయింది, నా వెర్రికి.

స్త్రీయే నీతికి మార్గదర్శకురాలు, స్త్రీ లేకపోతే ప్రపంచంలో నీతే లేదా!